EDUCATION SPECIAL Advt.Spl.



సమన్వయంతో సమస్యలు పరిష్కరించుకుందాం

- అధికారుల నోటీసులకు సమాధానం ఇవ్వాలి
- మౌలిక వసతుల కల్పనకు కృషి
- బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే వివేకానంద్



నివాసితుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

నిజాంపేట్ : అందరి సహకారంతో సమస్యలను పరిష్కరించుకుందామని బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి, నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలను అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. మంజీరా నీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ లీకేజీ, పార్క్ నిర్మాణం, శ్మశాన వాటిక, ఆర్టీసీ బస్సు సౌకర్యం , లబ్ధిదారులకు నోటీసులు జారీ చేయడం వంటి సమస్యలతో అనేక ఇబ్బందులు పడుతున్నామని నివాసితులు ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే దుండిగల్, బహదూర్‌పల్లిలో అనేక డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద మౌలిక వసతులను కల్పించామన్నారు. అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఉంటున్న లబ్ధిదారులతో పాటు ఇళ్లలోకి రాని వారికి కూడా అధికారులు వివరణ కోరుతూ నోటీసులు జారీ చేస్తున్నారని, లబ్ధిదారులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులకు వివరిస్తూ నోటీసులకు జవాబు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత, రాఘవేందర్‌రావు, రజితా రవికాంత్, కొలన్ మీనా సునీల్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరిజ్యోతి సతీష్, డబుల్ బెడ్‌రూం ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీందర్, వాటర్ వర్క్స్ డీజీఎం చంద్రమోహన్, టీడబ్ల్యూస్ ఈఈ రవీందర్, డీఈలు మారుతి, నర్సయ్య, ఏఈలు దుర్గా ప్రసాద్, కరుణాకర్, మున్సిపల్ మేనేజర్ పవన్, ఏఈ ప్రవీణ్, శానిటేషన్ ఇన్‌చార్జి సుకృత తదితరులు పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి

నిజాంపేట్ : కాలనీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మధురా నగర్ నూతన అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు, ప్రజాప్రతినిధులకు మధ్య సంక్షేమ సంఘాలు వారధిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో నూతన అధ్యక్షులు హేమంత్ రావు, ఉపాధ్యక్షులు మద్దయ్య, శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి వెంకయ్య, కోశాధికారి కోటిరెడ్డి, సంయుక్త కోశాధికారి నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు పరామర్శ

దుండిగల్: ఇటీవల కాలుకు గాయమైన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును పలువురు శనివారం పరామర్శించారు. శంభీపూర్‌లోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ఆయనను కలిసి ఆరోగ్య స్థితిని తెలుసుకున్నారు.



శంభీపూర్ రాజుతో మాట్లాడుతున్న కృష్ణారావు, కర్నె ప్రభాకర్

విగ్రహ ప్రతిష్ఠ

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జయభేరి కాలనీలో శనివారం సంజీవని హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం శనివారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మాజీ కౌన్సిలర్ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

EDUCATION SPECIAL Advt.Spl.

కాలనీ సమస్యలు పరిష్కరించాలి

- ఎంపీ ఈటల రాజేందర్


ఎంపీ రాజేందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కుత్బుల్లాపూర్: ప్రజా సమస్యలపై అధికారులు ఎప్పటికప్పుడు స్పందిస్తూ పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శనివారం బీజేపీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు ఎం.ఎస్.వాసు, సుభాష్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు విజయేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఎంపీని కలిసి స్థానిక సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ఎస్ఆర్ నాయక్‌నగర్‌లో ఓపెన్ నాలా దుర్గంధంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రెసిడెంట్ గోగినేని శ్రీనివాస్, రామ్‌లీలా మైదానంలో ఏళ్ల తరబడి పారుతున్న మురుగునీటి సమస్యను పరిష్కరించాలని రామాలయ కమిటీ సభ్యులు రవీందర్‌ముదిరాజ్, నందగోపాల్, నర్సాపూర్ రాష్ట్ర రహదారి నుంచి కాలనీకి వచ్చే రోడ్డుకు అడ్డుగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలని, సాయిబాబానగర్ పుష్పగిరి బస్తీలో ఖాళీ స్థలంలో కమిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని, దయానంద్‌నగర్ సొసైటీలో డ్రైనేజీ పారుతోందని, అల్లూరి సీతారామరాజునగర్‌లో సీసీ రోడ్డు వేయాలని కోరారు. ఎంపీ సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో కల్యాణి శ్రీనివాస్, చిన్నస్వామి, గిరిబాబు, విగ్నేష్‌ముదిరాజ్, సత్యనారాయణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల అభ్యున్నతికి కేంద్రం కృషి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి
- ప్రధాని చిత్రపటాలకు క్షీరాభిషేకం

సుభాష్‌నగర్: కేంద్ర ప్రభుత్వం కుల గణనతో బీసీల అభ్యున్నతికి కృషి చేస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి అన్నారు. శనివారం షాపూర్‌నగర్ మార్కెట్‌లో సూరారం డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కేశవ్‌యాదవ్ ఆధ్వర్యంలో ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మేడ్చల్ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు బక్క శంకర్‌రెడ్డి, భాను చందర్, తిరుపతిదాస్, నరసింహ, జోగిని రాజు తదితరులు పాల్గొన్నారు.


షాపూర్‌నగర్ మార్కెట్‌లో క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు


చింతల్‌లో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

చరిత్రాత్మక నిర్ణయం

చింతల్: కులగణనపై కేంద్రం ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని బీజేపీ చింతల్ డివిజన్ అధ్యక్షుడు రాజేష్‌చారి అన్నారు. కులగణన నిర్ణయాన్ని హర్షిస్తూ శనివారం పీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సూర్యారావు, రాజా సదానంద్, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పత్తికుంట చెరువును పరిరక్షించాలి


ఆర్ఐకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నిజాంపేట్ : బాచుపల్లి పత్తికుంట చెరువును కబ్జా కాకుండా పరిరక్షించాలని బీజేపీ బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్‌రాజు అన్నారు. శనివారం నాయకులతో కలిసి చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ పత్తికుంట చెరువునీ సుందరీకరణలో భాగంగా పనులు ప్రారంభించారని, ఇదే అదునుగా కొంతమంది చెరువు కబ్జాకు యత్నిస్తున్నారని తెలిపారు. 80 గజాల దర్గా, చెరువును యధా స్థితిలో ఉంచి అభివృద్ధి కార్యక్రమాలు జరపాలని తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐకి, నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. భవిష్యత్‌లో చెరువులు, ప్రభుత్వ స్థలాలు ఎలాంటి కబ్జాలకు గురి కాకుండా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ నాయకులు డాక్టర్ ఎంఎస్ రాజు, సుమన్ రావు, గజ్జెలి సంతోష్, రవి యాదవ్, ప్రహ్లాద్, సైదులు, బీజేవైఎం అధ్యక్షులు భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ మేయర్‌కు ఆహ్వానం

నిజాంపేట్ : ఇందిరమ్మ కాలనీ ఫేజ్ 2లో ఈ నెల 9 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించే పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానం ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలకు, శివాలయం శంకుస్థాపన వేడుకలకు హాజరవ్వాలని మాజీ మేయర్ నీలా గోపాల్‌రెడ్డిని శనివారం ఆహ్వానించారు.





నిబంధనలు పాటించాలి

కుత్బుల్లాపూర్: డ్రైవింగ్ స్కూళ్ల నిర్వాహకులు తప్పకుండా ఆర్టీఏ నిబంధనలు పాటించాలని అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు అన్నారు. శనివారం కొంపల్లిలోని ఏఎంఆర్ గార్డెన్స్‌లో మోటార్ డ్రైవింగ్ స్కూళ్ల నిర్వాహకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు సంవత్సరాల అనుభవజ్ఞులైన డ్రైవర్లతో శిక్షణ ఇవ్వాలని, డ్రైవింగ్ లైసెన్స్‌లు లేని వారికి, 18 సంవత్సరాల నిండని వారికి డ్రైవింగ్ నేర్పవద్దని సూచించారు. శిక్షణ ఇచ్చే డ్రైవర్లు లెర్నర్లకు ట్రాఫిక్ నిబంధనలు తెలపాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, డ్రైవింగ్ స్కూళ్ల నిర్వాహకులు, శిక్షణా డ్రైవర్లు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు ఆర్థిక భరోసా


చెక్కు అందజేస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

నిజాంపేట్ : సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు ఆర్థిక భరోసా లభిస్తుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలువురికి చెక్కులను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత

సుభాష్‌నగర్: రాజీవ్ స్వగృహ స్థలంలో నిర్మాణాన్ని పోలీస్ బందోబస్తు మధ్య రెవెన్యూ అధికారులు శనివారం నేలమట్టం చేశారు. గాజులరామారం డివిజన్ మెట్‌కానిగూడలోని రాజీవ్ స్వగృహకల్పకు కేటాయించిన స్థలంలో ఓ మహిళ 120 గజాల స్థలంలో శనివారం స్లాబ్ వేసేందుకు పనులను ప్రారంభించింది. సమాచారం అందుకున్న స్వగృహ అధికారులు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గులాం కలీం నేతత్వంలో పోలీసు బందోబస్తు మధ్య నిర్మాణాన్ని కూల్చివేశారు. అనంతరం సదరు స్థలంలో రాజీవ్ స్వగృహ బోర్డును ఏర్పాటు చేశారు.





